# ఏబిసిడి వర్గీకరణ అమలయ్యే వరకు పోరాటం..

## మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్



ప్రజావినికిడి, (ముషీరాబాద్):
ఏబిసిడి వర్గీకరణ అమలయ్యే వరకు నిరంతరం పోరాటం కొనసాగించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగల రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఆర్ టీఎస్ అప్పికట్ల భరత్ భూషణ్, బంధు సొసైటీ అధ్యక్షులు పల్లెల వీరస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మన జాతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా క్షేత్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు బలోపేతం కోసం భవిష్యత్తు కార్యచరణ ప్రణాలికను రూపొందించాలన్నారు. ఈ తరం కోసం కాకపోయినా ముందు తరాల కోసమైనా మనమంతా పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఒకే వేదిక మీదకు వచ్చి జాతీయ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏబిసిడి వర్గీకరణ అమలయ్యే వరకు నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.గూడు లేని పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టే వరకు కృషి చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం అమలు చేసి ప్రతి కార్పొరేట్ స్కూల్, కాలేజీలో 25శాతం ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. ప్రైవేట్ రంగ కంపెనీలు రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బంధు సోసైటీ అధ్యక్షులు పల్లెల వీరస్వామి,రిటైర్డ్ ఓయూ ప్రొఫెసర్ మత్తయ్య, విజయ్ పాల్,ముత్యాల మురళీధర్,బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వషపాక నరసింహ, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య, సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్,వికేసి పార్టీ అధ్యక్షులు జిలకర శ్రీనివాస్,జగిలి భాస్కర్ మాదిగ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నడ్డాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏడెల్లి



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
జాతీయ బిజెపి అధ్యక్షులు,కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు జగత్ ప్రకాష్ నడ్డాకు హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలను సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని కోరారు.దేశ హితం కోసం ఇంకా మంచి కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.

# నందిగామ మండల ఎమ్మార్వో ఆఫీస్ కొరకు కు ఎమ్మెల్యే స్థలం పరిశీలన



ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మార్వో ఆఫీస్ ఏర్పాటుకై స్థల పరిశీలన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ,ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కొమ్ము కృష్ణ,కుమారస్వామి గౌడ్,చంద్రపాల్, మండల ఎమ్మార్వో రాజేశ్వర్,నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధరణిలో నిషేధ భూముల జాబితా నుండి తొలగించండి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి హాజీపల్లి గ్రామ రైతుల విజ్ఞప్తి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫార్సులేఖతో కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకుడు సింగారం సుదర్శన్..**

**షాద్ నగర్ ఆర్డీవోకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ధరణి పోర్టల్‌లోని నిషేధిత అసైడ్ భూముల జాబితా నుండి పట్టా భూములను తొలగించాలని రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో బాధిత రైతుల పట్టా పాసు పుస్తకాలను తిరిగి జారీ చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని హాజీ పల్లి గ్రామస్తులు, రైతులు కోరారు. సోమవారం
ఈ అంశానికి సంబంధించి,ధరణి పోర్టల్‌లో పొరపాటున నిషేధిత భూములుగా వర్గీకరించబడిన కొన్ని హాజీపల్లి గ్రామ రైతుల భూములకు సంబంధించిన సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు సింగారం సుదర్శన్ తీసుకోవచ్చారు.ఈ భూములు వాస్తవానికి స్పష్టమైన చట్టబద్ధమైన పట్టా భూములు,అలాగే క్లరికల్ తప్పుల కారణంగా,నిషేధిత భూముల కేటగిరీ కింద తప్పుగా గుర్తించబడ్డాయని సుదర్శన్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ద్వారా సిఫార్సు లేఖను కలెక్టర్ కు స్వయంగా అందజేశారు.ఈ తప్పుడు వర్గీకరణ సంబంధిత రైతులకు గణనీయమైన అసౌకర్యానికి దారితీసిందనీ భూమిపై వారి హక్కులను ప్రభావితం చేస్తుందని మరియు చట్టపరమైన మరియు పరిపాలనా సమస్యలను కలిగిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్న లేఖలో స్పష్టం చేశారు.నష్టపోయిన భూములు చట్టబద్ధంగా రైతులకు చెందినవని,గతంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఈ భూములకు పట్టా పాసుపుస్తకాలు జారీ చేశారని వివరించారు. అయితే క్లరికల్ పొరపాటు వల్ల ఇప్పుడు ధరణి పోర్టల్‌లో నిషిద్ధ కేటగిరీ కింద భూములు దర్శనమివ్వడం సరికాదన్నారు.ఈ విషయాల నేపథ్యంలో, ఈ భూములను నిషేధిత కేటగిరీ నుండి తొలగించడానికి ధరణి పోర్టల్‌లో అవసరమైన సవరణలు చేయవలసిందిగా కోరారు.అదనంగా, బాధిత రైతులకు పట్టా పాసుపుస్తకాలను తిరిగి జారీ చేయండి అని ఎమ్మెల్యే తో పాటు స్థానిక రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి స్పందిస్తూ షాద్ నగర్ ఆర్డీవోకు అక్కడే ఆదేశాలు జారీ చేశారని ఈ సమస్యపై నివేదిక మూడు రోజుల్లో అందజేయాలని కోరారు.

# శివ మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీమల్లికార్జున భక్తసమాజం ఆధ్వర్యంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ గురుస్వామి,ముద్రగౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శివ మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆ పరమేశ్వరునికి మహా రుద్రాభిషేకం పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# రామేశ్వర దేవాలయం వద్ద మౌలిక సదుపాయాలు విఫలం..

**ఎక్కడ వేసిన చెత్త అక్కడే దర్శనం.. :చూస్తూ చూడనట్టు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామేశ్వరం దేవాదయ శాఖ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సోమవారం రోజు రామేశ్వరం ఈఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ మాట్లాడుతూ,షాద్ నగర్ పట్టణనికి కూత వేటు దూరంలో కొన్ని వందల ఏళ్ళ చరిత్ర కలిగిన పురాతన ఆలయలలో రామేశ్వరం ఒకటి నిత్యం రద్దీగా ఉంటుంది.ముఖ్యంగా కార్తీక మాసం,పౌర్ణమి రోజు,శివరాత్రి రోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అలాంటిది కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం లో విఫలం అయ్యింది అని చెప్పవచ్చు.
ఎక్కడ వేసిన చెత్త, అక్కడే ఉంది.ప్రసాదం లో నాణ్యతలేదు. నాణ్యత లేకపోగా, ప్రసాదం, కొబ్బరికాయలు,వారికి ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచి అమ్ముతుంటే అడిగేనాధుడే లేడు,వచ్చిన భక్తులకు కనీసం తాగునీరు సరఫరా చేయడంలో కూడ దేవాదాయ శాఖ విఫలం అయ్యింది తక్షణమే పైన తెలిపిన వసతులు కల్పించాలి. లేని యెడల బజరంగ్ దళ్ చూస్తూ కుర్చోదు అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా సురక్ష ప్రముక్ ప్యాట వంశీ,నగర సహాసంయోజక్ గిరి,భాను,పవన్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వెరికోస్ వీన్స్ తో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ అశోక్ గౌడ్ కు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వెరికోస్ వీన్స్ కారణంగా సీనియర్ జర్నలిస్ట్ అశోక్ గౌడ్ కు చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ఏ అవసరం ఏర్పడిన ఫోన్ కాల్ దూరంలో ఉంటానని జర్నలిస్టులు నన్ను కలవడానికి సందేహ పడవద్దని ఈ సందర్భంగా అన్నారు.

# లగచర్ల కలెక్టర్‌పై దాడి ఘటనలో నిందితుడు సురేశ్‌కు పోలీస్ కస్టడీ

**రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించిన కోర్టు**

**దాడి ఘటనలో గత నెల 19న న్యాయమూర్తి ఎదుట లొంగిపోయిన సురేశ్**



ప్రజావినికిడి,వికారాబాద్: లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో నిందితుడు సురేశ్‌ను కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. లగచర్ల ఘటనలో సురేశ్ ఏ2 నిందితుడిగా ఉన్నాడు. రెండు రోజుల పాటు విచారణకు అనుమతించడంతో రేపు, ఎల్లుండి పోలీసులు అతనిని విచారించనున్నారు.లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కేసులో ఏ2 నిందితుడు సురేశ్ రాజ్ గత నెల 19న కొడంగల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట లొంగిపోయాడు. ఈ కేసులో అరెస్టైన నిందితులకు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను సంగారెడ్డి జైలుకు తరలించారు. ఈ కేసులోమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై ప్రధాన నిందితుడిగా అభియోగం మోపిన పోలీసులు అతనిని కూడా అరెస్ట్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇండియన్ మీడియా కౌన్సిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పి సి ఆదిత్య..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మన సినిమా దేశ రాజధాని ఢిల్లీకి చెందిన ఇండియన్ మీడియా కౌన్సిల్ వారు సీనియర్ జర్నలిస్టు విలక్షణ సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యను తెలుగు రాష్ట్రాలకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గానియమిస్తూ ఉత్తర్వులు,గుర్తింపు కార్డుని పంపి అభినందనలు తెలిపారు. ఇండియన్ మీడియా కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు అబ్దేష్ శర్మ ఈ సందర్భంగా వివరిస్తూ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గాక సినీ రంగంలో గత 30 సంవత్సరాలుగా పలు ఉపయోగత్మక సినిమాలు రూపొందిస్తూ జాతీయ స్థాయిలో పలు అవార్డులు రివార్డులు సాధించిన డాక్టర్ పిసి ఆదిత్యను తమ సంస్థ ఇండియన్ మీడియా కౌన్సిల్ కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం చాలా గర్వంగా ఉందన్నారు. దక్షిణ భారతదేశంలో కూడా ఆదిత్య సారథ్యంలో ఐఎంసి సేవలు విస్తరిస్తాయని అబ్దేష్ శర్మ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పిసి ఆదిత్య స్పందిస్తూ తాను సినీ దర్శకుడిగా రాణించడానికి తనకు పునాది జర్నలిజమని ఐఎంసి ద్వారా జాతీయ స్థాయిలో ఉన్నత పదవికి నన్ను ఎంపిక చేయడం తెలుగు పాత్రికేయుడుగా గర్విస్తున్నానని తెలిపారు.తెలుగు పాత్రికేయుల గలం దేశ రాజధాని లో కూడా వినిపించే అవకాశం లభించడం ఆనందకరమని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి సి ఆదిత్యకు అభిమానులు శ్రేయోభిలాషులు తన శిష్యులు ఆదిత్యని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 14 రాష్ట్రాలలో పాదయాత్ర చేస్తున్న బాల క్రిష్ణ గురుస్వామి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కారీ ని గోరక్షణ కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు180 రోజులు,4900 కిలోమీటర్లు 14 రాష్ట్రాలలో పాదయాత్ర చేస్తున్న బాల క్రిష్ణ గురుస్వామి బృందం నాగపూర్ లోని వారి నివాసం లో కలవడం జరిగింది. దేశీ గోవులు అంతరించి పోతున్నాయని,తన గో సంతతిని కాపాడడానికి రిధి గో మాత శ్రీనగర్ లాల్ చౌక్ నుండి కన్యాకుమారి వరకు 6 నెలలు పాదయాత్ర లో పాల్గొంటున్నదని,దేశీ వాళి ఆవులను కాపాడాలని,గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని,గో ఉత్పత్తుల వినియోగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలకు తెలియ చేయాలని,గో హత్య చట్టాలను తీవ్ర తరం చేసి,గో హత్యలను ఆపాలని అభ్యర్థించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సానుకూలంగా స్పందించిన శ్రీ నితిన్ గడ్కారీ కేంద్ర ప్రభుత్వం దేశీ గోవంశం కోసం పనిచేస్తున్నదని ఖచ్చితంగా గో రక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# రైతులకు దీర్ఘకాలిక సన్నకార రుణాలను పంపిణీ చేసిన చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):శంషాబాద్ మండల మండల కేంద్రం చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్ అధ్యక్షతనలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ప్యాక్స్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బైక్ అని వెంకటేష్ కొత్త లక్ష్మారెడ్డి,మామిళ్ల కుమార్,కట్టా సురేందర్,శంకరయ్య అనే రైతులకు దీర్ఘకాలిక సన్నకార రుణాల సుమారు 1801000/- రూపాయల చెక్కులను దవణాకర్ గౌడ్ చేతుల మీదుగా వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఏనుగు దేవేందర్ రెడ్డి,మంచర్ల మోహన్ రావు ప్రశాంత్ రెడ్డి బాల్య నాయక్ రూప విజయలక్ష్మి,సీఈఓ యాదయ్య,సిబ్బంది సురేష్,మధుమతి, జగపతిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి..

## - వర్కాల కృష్ణ..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యమని అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు వర్గాల కృష్ణ, కార్యదర్శి చిలక శివకుమార్,కోశాధికారి భీమన పల్లి అశోక్ అన్నారు.అంబర్ పేట పద్మశాలి సంఘం 12వ వార్షికోత్సవాన్ని ఓయూలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు వర్కాల కృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ దాగి ఉంటుందని అలాంటి వారిని వెతికి చేయూతనివ్వడంతో వారి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. అంతేకాకుండా పద్మశాలి కుల బాంధవులకు, విద్యార్థులకు గాను ప్రభుత్వ పరమైన కార్యకలాపాలు ఏమైనా ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు.రాబోయే రోజుల్లో విద్యార్థులు మరెన్నో ప్రతిభా పాటవాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**ఆరు గ్యారంటీలు 66 హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..**

**రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుంది..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**





ప్రజావినికిడి,(మహబూబాబాద్):
మహబూబాబాద్ నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు వైవి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థాగత ఎన్నికలు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయిన చార్జ్ షీట్ ఆవిష్కరణ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహబూబాబాద్ సంస్థాగత ఎన్నికల ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.వారితో పాటు మాజీ జిల్లా అధ్యక్షులు రాంచందర్ రావు,మురళి, ధర్మారపు వెంకన్న, లక్ష్మణ్ నాయకు చిలుపూరీ వెంకన్న, చీకటి మహేష్, రాంబాబు శశివర్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయినా కూడా 6గ్యారంటీలు,66 హామీలు,420 వాగ్దానలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని,అన్ని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.
నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,మహిళలకు 2500 రూపాయలు, అదనంగా 2000 ఫింక్షన్ అలాగే రైతులకు 15 వేల పెట్టుబడి సాయం ఇస్తామని పేద ప్రజలకు మొండి చేయి చూయించిందని మండిపడ్డారు.రైతులను మహిళలను విద్యార్థులను నిరుద్యోగ యువతను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ సమరశాంఖరావం పూరించిందని,ఈ నెల 2నుండి 5 వరకు బైక్ ర్యాలీలు పబ్లిక్ సమావేశాలలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని అన్నారు.
అదేవిదంగా రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణా అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం..

**కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేరుస్తావని ప్రజలకు చెప్పి మోసం చేసే ప్రయత్నం..**

**రాజేంద్రనగర్ ఆర్డిఓ కు వినతిపత్రం అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి..**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి..**



ప్రజావినికిడి, (రాజేంద్ర నగర్):డిసెంబర్ 02: రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని రాజేంద్ర నగర్ ఆర్టీవో కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్ర నగర్ అసెంబ్లీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి ముఖ్య నాయకులతో కలిసి ఆర్డిఓ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేందుకు అనేక రకాల గ్యారంటీ లను ఇచ్చి వాటిని నెరవేర్చడం లో కాంగ్రెస్ పూర్తి గా విఫలమైందని రెవెన్యూ డివిజన్ అధికారి ని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది మరి ఆనాడు సుజుకి సమయంలో ఆరు గ్యారెంటీ 66 హామీలను చెప్పేసి సోనియాగాంధీ సంతకం పెట్టి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేరుస్తావని ప్రజలకు చెప్పి మోసం చేసే ప్రయత్నం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు.ఈ ఆరు గ్యారెంటీలు గాక ఆరు మోసాలు గా మరినాయి.66 హామీలు కూడ 66 మోసాలు గా మరిని విషయం ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో ఇచ్చిన 1). గృహ జ్యోతి, 2). మహాలక్ష్మి పథకం,3). సొంత ఇంటి పథకం, 4). యువతకు ఉపాధి హామీ, 6). వృద్దులకు అందని చేయూత అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ఎ ఒక్క పథకం కూడా ప్రజల వద్దకు తీసుకొకుండా, ప్రజలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం జరిగింది.మేము ఏదో చేసినం ప్రజలకి ఇచ్చినటువంటి హామీలను, వాగ్దానాలను,అమలు చేసినం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశాము ప్రజలను ఉద్దరించినాము, ప్రజల ను అభివృద్ధి చేసినం అన్నటుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం విజయోత్సవాలు చేసుకుంటా ఉన్నది.ఏ వాగ్దానాలు అమలు చేశారు.ప్రభుత్వం కూడా స్పష్టంగా చెప్పలేనటువంటి పరిస్థితి ఆరు హామీలు 66 గ్యారెంటీలు 100 రోజుల లోపు ప్రజలకు అందజేస్తాం మేము ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తామని చెప్పడం జరిగింది.కానీ ఇప్పటివరకు కూడా ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఏదైతే రైతు రుణ మాఫీ అన్నారు. ఈరోజు కూడా సగం మంది రైతులకు రుణ మాఫీ పూర్తి అమలు చేయలేదన్నారు.అది కూడా ఊరికి ఊరికి 100 రోజుల్లోపు పూర్తి చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా దానిని కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి చూస్తా ఉన్నాం.అదే కాకుండా దాంతో పాటు ఏవైతే హామీలు ఉన్నాయో రైతుబంధు అనే కార్యక్రమంలో భరోసా కార్యక్రమం గా కూడా అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీల గురించి అధికార కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే అర్ధాంతరంగా కేసులు పెట్టి,అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకొని వేధించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రాజెక్టుల పేరుతో ఈరోజు పేదల భూములుగుంజుకోవడం ప్రయత్నం,హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చే ప్రయత్నం, మూసి సుందరికరణ మూసి ప్రక్షాళన పేరుతో ఈరోజు పేదల ఇళ్లను గుంజుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కాబట్టి ఈరోజు సంవత్సరం పూర్తయిన నాక్కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయనందువలన యొక్క వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంబడి ఖచ్చితంగా ప్రజల్లో చైతన్య వంతం పరిచి ఈరోజు ప్రజలు వెంట, ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. కచ్చితంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని కచ్చితంగా నెరవేరుచేంతవరకు ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం కొనసాగుతుందని తెలియజేయడం జరిగింది. మనం చూస్తా ఉన్నాము ఈరోజు అనేక గ్యారంటీ లు 6 గ్యారంటీలు 100 రోజుల లోపు అమలు చేస్తామని ప్రజలకు చెప్పడం, 66 హామీలు గాని సంవత్సరం పూర్తవుతున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల 66 హామీలను నెరవేర్చేదాక ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం కొనసాగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క నరసింహ రెడ్డి,అంజన్ కుమార్,బొక్క వేణుగోపాల్,అసెంబ్లీ ఇన్చార్జి,మల్లేష్ యాదవ్,మల్ల రెడ్డి, కొమ్రయ్య,మొంద్ర సంగీత,లక్ష్మి నారాయణ,బొక్క బల్ రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ అత్తాపూర్ విజయ్, ఆడికే జనార్ధన్, మహేష్ యాదవ్, భిక్షపతి యాదవ్,భీం అర్జున్ రెడ్డి,జోగి రవి, సత్యనారాయణ, వెంకటేష్,ప్రశాంత్ నాయక్,భువనేశ్వర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

